క్లుప్తంగా

అంగన్‌వాడీ విద్యార్థుల కోసం స్పెషల్ డ్రైవ్

పెద్దపంజాణి: మండలంలోని 322 మంది అంగన్‌వాడీ విద్యార్థులకు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాలాజి తెలిపారు. పెద్దపంజాణిలో జరుగుతున్న ఆధార్ ఎన్‌రోల్‌మెంటు, బర్త్ సర్టిఫికెట్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం కోగిలేరు పంచాయతీలో జరుగుతున్న గోకులం షెడ్డు పనులను ఏపీఓ మురుగేషన్‌తో కలసి తనిఖీ చేశారు. చలమంగళం పంచాయతీలో ఈకేవైసీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ పరిశీలించారు.

డిగ్రీ కళాశాలకు నాక్ బీప్లస్ గ్రేడ్

పుంగనూరు: పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బీప్లస్ గ్రేడ్‌ను కేటాయిస్తూ నాక్ కమిటీ శనివారం ఉత్తర్వులు పంపింది. ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కళాశాల కమిటీ సభ్యులు, పూర్వవిద్యార్థులు కలసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తవత్సలరాజు, బాలసుబ్రమణ్యం, సతీష్, రెడ్డెప్పరెడ్డి, సత్యనారాయణగుప్తా, పూర్వవిద్యార్థులు విజయ శంకర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి



ప్రయోగాలను తిలకిస్తున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి ఉన్నతాశయంతో ఎదగాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సూచించారు. శనివారం పట్టణంలోని రాగశ్రీ పాఠశాలలో గుడిపల్లిలోని అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నేషనల్ మ్యాథ్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్మన్ విద్యార్థులచే ప్రదర్శించిన మ్యాథ్స్, సైన్స్ ప్రయోగాలను తిలకించారు. ఫౌండేషన్ అధికారులు ఉదయ్, మురళి, పార్థసారథి, రాగశ్రీ కరస్పాండెంట్ రఘుపతి, నేత అమరనాథ్ పాల్గొన్నారు. మండలంలోని పట్రపల్లి సచివాలయ పరిధిలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జెడ్పీ చైర్మన్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను తీసుకున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

రొంపిచెర్ల: వినియోగదారుల హక్కుల కరపత్రాలు, పోస్టర్లను తహసీల్దార్ కిరణ్‌కుమార్ విడుదల చేశారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం రొంపిచెర్ల తహసీల్దార్ కార్యాలయంలో కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం బాబు, పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అమరనాథ్, డాక్టర్ రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ ముబారక్ పాల్గొన్నారు.

మందులు మార్పు చేయాలి

రొంపిచెర్ల: మామిడి పంటపై పిచికారీ చేసే మందులు మార్పు చేయాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం రొంపిచెర్ల మండలం గానుగచింత పంచాయతీలోని చల్లింపల్లెలో మామిడి పంట సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాది మామిడి కాయలు దెబ్బతినకుండా తొడిగే కవర్లను 50 శాతం రాయితీతో ఇస్తామని తెలిపారు. ఉద్యాన అధికారిణి సంతోషికుమారి, సహాయకులు నరసింహులు, సుబ్రమణ్యం, శ్రావణి, నర్మద, సుజాత, వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుగా వాడాలి



బహుమతి ప్రదానం చేస్తున్న అధికారులు

సదుం: విద్యుత్‌ను పొదుపుగా వాడాలని హెచ్‌ఎం జయకుమార్‌రెడ్డి తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ఇంధన పొదుపు, విద్యార్థుల పాత్ర, సమాజం బాధ్యత అనే అంశంపై వ్యాస రచన, వక్తృత్వపు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యుత్ సిబ్బంది బాబు, ధనశేఖర్, ప్రకాష్, టీచర్లు పాల్గొన్నారు.

హైనా దాడి: రెండు గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న బాలసుబ్రమణ్యం

చౌడేపల్లి: హైనా దాడిలో రెండు గొర్రెలు మృతిచెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా.. దాదేపల్లెకు చెందిన హైదర్‌ఖాన్ శుక్రవారం బుటకపల్లె గుట్ట సమీపంలోకి గొర్రెలను మేతకు తోలుకెళ్లా డు. గొర్రెల మందపై హైనా దాడి చేయగా రెండు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మందలో రెండు గొర్రెలు తక్కువగా ఉన్నట్లు గుర్తించిన అతను, అటవీ ప్రాంతంలో వెతకగా వెలుగులోకి వచ్చిన ట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని బీట్ ఆఫీసర్ కెఆర్ రవి కుమార్‌తో కలిసి పరిశీలించారు. సుమారు రూ.25 వేలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.



వి.కోట: కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పలమనేరులో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ



కుప్పం: మిథున్ రెడ్డి అనుచరుల ఆధ్వర్యంలో..

జై జగన్.. జైజై జగన్

- అంబరాన్నింటిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలతో సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పేదలు, సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారు, కార్యకర్తలు, నేతలు కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచి జై జగన్..జైజై జగన్ అంటూ సంబరాలు చేసుకున్నారు. జననేత పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు రక్తదానం చేశారు. పేదలకు అన్నదానం చేశారు.

పలమనేరు: వైఎస్సార్‌సీపీ శ్రేణులు పట్టణంలోని ఏటీఎం సర్కిల్ వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఈ కార్యక్రమాల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. పట్టణ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మాజీ పట్టణ కన్వీనర్ మండీసుధా, చెంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండలంలోని టి.వడ్డూరు, కరిడిమొడుగు, కొలమాసనపల్లి గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

వి.కోటలో..

వి.కోట: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ యువరాజు, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్ వద్ద భారీ కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీహెచ్‌సీలోని రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీలు తమీమ్‌ఖాన్, లక్ష్మన్‌రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, నేతలు అమరనాథ్, హరినాథ్, సురేంద్రగౌడ్, ఆంజనేయులు, పూల నాగ,బాబు, కిషోర్‌గౌడ్, చలపతి, సుబ్బన్న, ఓగు సురేష్, శుభాష్, శీనన్న పాల్గొన్నారు. ఓగు పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ కేక్ కట్ చేశారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: పెద్దపంజాణి, అప్పినపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగల్ విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, ఎంపీటీసీలు గురుమూర్తి, పరంధామ, చంద్రారెడ్డి, సర్పంచ్‌లు జాఫర్, రమేష్ బాబు, చంద్రశేఖర్, చంద్రమోహన్, భాస్కర్, కుమార్‌రెడ్డి, ధనంజయ, మురళి, వెంకట్‌భార్గవ్, నగేష్‌రెడ్డి, నేతలు తమ్మిరెడ్డి, డా.చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సురేష్, పద్మనాభ జెట్టి, పృథ్వీ, సన్నపరెడ్డి, శ్రీరాములు రెడ్డి, వెంకటరత్నం పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె, లక్కనపల్లెలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ పాల్గొని జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుంగనూరులో

పుంగనూరు: జగన్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి సంబరాలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు పూలత్యాగరాజు, అమ్ము, కిజర్‌ఖాన్, నటరాజ, సాజిదాబేగం, రేష్మా, భారతి, పార్టీ నాయకులు కొండేటి నరేష్, రాజేష్, మహబూబ్ బాషా, అయాజ్, నంజుండప్ప, రమణ, బాబు, రాజీ, రెడ్డెప్ప పాల్గొన్నారు.

సోమలలో..

సోమల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, మండల నాయకులు గంగాధర్, అమాసమోహన్, నాగేశ్వరరావు, నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీలు ప్రభాకర్, సయ్యద్‌బాషా, ఎంపీటీసీలు సావిత్రి, హరినాథ్ పాల్గొన్నారు.

సదుం: మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఇమ్రాన్, సర్పంచ్ ఉషారాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీంబాషా, మండల కన్వీనర్ చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, సూర్యనారాయణరెడ్డి, విజయశేఖర్, శ్రీనాథనాయుడు, నాగిరెడ్డి, రామనారాయణరెడ్డి, కె.రవీంద్రనాథరెడ్డి, కరీముల్లా, అబూబక్కర్, ఐడియా కాలేషా, రాజాసాహెబ్, బాబు, ఎం.హరినాథరెడ్డి, నరేష్ ,సైపుల్లాఖాన్, ఓబులేసు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక బస్టాండులో జెడ్పీటీసీ దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. అదేవిధంగా కోటూరులో సర్పంచ్ జయసుధమ్మ, నాగభూషణరెడ్డి, ఎంపీటీసీ షాహీనాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కొలింపల్లె క్రాసులో సర్పంచ్ సోని, వెంకటరెడ్డి, గంగిరెడ్డి, బీఎస్‌రెడ్డి, మునిక్రిష్ణమనాయుడు ఆధ్వర్యంలో భారీ కటౌట్‌ను ఏర్పాటుచేశారు. మాజీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దెంటి శంకర్‌నారాయణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, మురళి, రెడ్డిప్రసాద్, మంజునాథరెడ్డి, రమేష్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, వల్లివేడు రాజారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, మంజుల, పి.చంద్ర, నాగరాజప్రసాద్, గోవిందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జాఫర్ హుస్సేన్,సైపుల్లా, రాజశేఖరరెడ్డి, రమణ, శివ, సైదులు, పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం: ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు. పట్టణం సమీపంలోని శ్రీ కదిరిబండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎంపీ మిథున్ రెడ్డి అనుచరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు.



మణీంద్రంలో..

పట్టించుకోని ఆంక్షలు..

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కుప్పం పర్యటనలో ఉండడంతో పుట్టిన రోజు వేడుకలకు పోలీసులు ఆంక్షలు విధించారు. కానీ వైఎస్సార్‌సీపీ కేడర్ పట్టించుకోలేదు. వాడవాడలో జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలు ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబంరాలు జరుపుకున్నారు.

కుప్పంరూరల్: కదిరిబండ వద్ద విద్యార్థినేత చీలేపల్లి రవి ఆధ్వర్యంలో, వసనాడులో మురళి, జరుగులో దేవరాజ్, వెండుగంపల్లిలో ధర్మ, మోట్లచేనులో మల్లప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వసనాడు గ్రామంలో మురళి ఆధ్వర్యంలో రాత్రి అన్నదానం చేశారు.

శాంతిపురంలో..

శాంతిపురం: పోలీసుల ఆంక్షలు, అధికార పార్టీ బెదిరింపులను దాటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను చౌడంపల్లిలో ఎంపీపీ వసుంధర, కుతేగానిపల్లిలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, నంజంపేటలో రెస్కో మాజీ వైస్ చైర్మన్ కోదండరెడ్డి, నాయనపల్లిలో ఏపీఎఫ్‌డీసీ మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి ఘనంగా నిర్వహించారు. తిమ్మరాజుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పార్టీ కార్యకర్తలు రాజేంద్ర, వెంకటస్వామి ఆధ్వర్యంలో 180 మంది పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు.



కదిరిబండలో..

రామకుప్పంలో..

రామకుప్పం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.



పుంగనూరులో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుతున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప



తిమ్మరాజుపల్లెలో నోటు పుస్తకాల పంపిణీ



నాయనపల్లిలో..



ఒడ్డూరులో..



పెద్దపంజాణిలో..



అప్పినపల్లిలో..



ఓగులో కేక్ కట్ చేస్తున్న వెంకటేగౌడ



సోమలలో సంబరాల్లో వైఎస్సార్‌సీపీ అభిమానులు



సదుం: కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి



రొంపిచెర్లలో..



చౌడేపల్లె బస్టాండులో..



కోటూరులో..





గంగవరంలో.., కల్లూరులో కేక్ కట్ చేస్తున్న నేతలు

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అప్సర్‌ఖాన్

రొంపిచెర్ల: రొంపిచెర్ల ఉర్దూ ప్రాథమిక, ఉన్నత, బాలుర ఉన్నత పాఠశాలలను ఉర్దూ జిల్లా పాఠశాలల పర్యవేక్షణాధికారి అప్సర్‌ఖాన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఏడాదిగా సోషియల్ ఉపాధ్యాయుడు లేరని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆ పోస్టును వెంటనే భర్తీ చేయాలని పాఠశాల కమిటీ వినతిపత్రం అందజేశారు. పాఠశాల చైర్మన్ ఖాదర్‌బాషా, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజాద్‌ఖాన్ పాల్గొన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం





కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం, సమావేశాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి

- తీర్మానాన్ని రద్దు చేయకనే టెండర్లకెళ్లారంటూ కౌన్సిలర్ల ఆగ్రహం
- ఎస్టీపీ యూనిట్‌లో భారీ కుంభకోణం
- స్వపక్షమే విపక్షంగా మారిన వైనం

పలమనేరు: పలమనేరు పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్ల కంటే వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లే మున్సిపల్ కమిషనర్, సిబ్బంది తీరును ఎండగట్టారు. స్థానిక కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండాలోని అంశాలపై చర్చ మొదలు కాకమునుపే సభ్యులు తమ సమస్యలకు అధికారులు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. కౌన్సిలర్లు మురళీకృష్ణ, సల్మాభారతి, కోదండరామయ్య, హైదర్, శ్యామ్ అజెండాలోని ఎనిమిదో అంశంపై అభ్యంతరం తెలిపారు. కమిషనర్‌ను నిలదీశారు. కౌన్సిలర్లు ఆమోదించలేదు. అజెండాలోని మిగిలిన అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

సమస్యలతో హోరెత్తించిన సభ్యులు...

అంబేడ్కర్ జయంతి, వర్ధంతిని సైతం చేపట్టకుండా కమిషనర్ ఎస్సీ, ఎస్టీలను అవమానించారని కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌రాజు ప్రశ్నించారు. గతంలో సీఆర్ అయిన వాటిపై నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ హైదర్ అడిగారు. పట్టణంలో బ్యానర్లను వారంరోజుల్లో ఎందుకు తొలగించడం లేదని మరో కౌన్సిలర్ నాగరాజు ప్రశ్నించారు.

కౌన్సిల్‌పై అభాండాలు పడినా ఖండించరా?

పట్టణంలోని ఖాళీస్థలాల్లో షాపుల నిర్మాణాలకు గతంలో కౌన్సిల్ తీర్మానం ద్వారా సక్రమంగా జరిగిన వ్యవహారంపై ఓ పత్రికలో తాము అక్రమాలకు పాల్పడ్డామని కథనం వెలువడితే కమిషనర్ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. తప్పులు మీరు చేసి తమపై నెట్టడాన్ని కౌన్సిలర్ కోదండరామయ్య ఖండించారు. కౌన్సిలర్లు కిరణ్ సమస్యలపై శ్యామ్ ప్రశ్నించారు.

ఎస్టీపీ యూనిట్ నిర్మాణంలో కుంభకోణం?

స్థానిక పెద్దచెరువు వ్యర్థాలను శుభ్రం చేసేందుకు రూ.20కోట్లతో చేపట్టనున్న ఎస్టీపీ యూనిట్ భూమి ఎంపిక విషయంలో కుంభకోణం జరుగుతోందని కౌన్సిలర్ మండీసుధా ఆరోపించారు. అసలు కౌన్సిల్‌కు తెలియకుండా ఎలా ఇవన్నీ చేస్తారని ప్రశ్నించారు. మొత్తం మీద సభ్యుల రసాభాస కారణంగా బడ్జెట్‌పై చర్చ ఆమోదం కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని, వారి సూచనలను పాటిస్తామని కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని నిరసన

పుంగనూరు: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని ఎస్‌డీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అన్వర్‌బాషా, యూసఫ్, జమీర్‌లాల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

పుంగనూరు: మండలంలోని తాండాల్లో ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 7200 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి, 135 లీటర్ల సారా, 40 ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకుని ఏడుగురిని అరెస్ట్ చేశారు. మండలంలోని పట్రపల్లెతాండ, పెద్దతాండ, చిన్నతాండాల్లో ఏఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి, ఈఎస్ శ్రీనివాస్‌తో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా వ్యాపా రులు బుక్యా శంకర్‌నాయక్, బాలాజీ నాయక్, కమలమ్మ, మునెమ్మ, మూడే శివశంకర్‌నాయక్, గిరిబాబునాయక్, రమేష్ నాయక్‌ను పట్టుకుని వారి వద్ద నుంచి కర్ణాటక మద్యం, సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే సారా తయారీకి ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకుని, వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈఎస్ సుబ్రమణ్యం, ఇన్‌స్పెక్టర్లు సురేష్ రెడ్డి, జవహర్‌బాబు, పవన్‌కుమార్, సత్యనారాయణ, సతీష్, శ్రీహరిరెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



సారా తయారీకి వినియోగించే వస్తువులను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

విభిన్న ప్రతిభావంతులకు పరికరాలు అందిస్తాం



పుంగనూరు : శిబిరంలో సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఆర్డీఓ భవాని, చిత్రంలో.. కమిషనర్ మధుసూదన్‌రెడ్డి

పుంగనూరు: పట్టణంలోని బసవరాజ హైస్కూల్‌లో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల ఉపకరణాల నమోదు కార్యక్రమంలో అవసరమైన వారికి పరికరాలు అందిస్తామని పలమనేరు ఆర్డీఓ భవాని తెలిపారు. శనివారం శిబిరాన్ని ప్రారంభించి, నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. శిబిరానికి ఇప్పటి వరకు 804 మంది హాజరై నమోదు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ శివకుమార్, కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ లీలామాధవి పాల్గొన్నారు.

పంటలకు బీమా చేసుకోండి

పలమనేరు: పలమనేరు వ్యవసాయశాఖ పరిధిలోని మండలాల రైతులు వరి, వేరుశనగ పంటలకు బీమా చేసుకోవాలని స్థానిక ఏడీ గీతాకుమారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రైతులు వరి ఎకరానికి రూ.84 ప్రీమియం చెల్లిస్తే ఇన్సూరెన్స్ రూ.42వేలు, వేరుశనగకు రూ.60 చెల్లిస్తే రూ.30వేలు నష్టపరిహారాన్ని పొందవచ్చు నని అందులో తెలిపారు. వరికి మండలం యూనిట్‌గా, వేరుశనగకు జిల్లా యూనిట్‌గా వాతారవణ ఆధారిత బీమా ఉంటుందని అందులో తెలిపారు. ఈనెల 31లోపు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని అందులో పేర్కొన్నారు. దళారులను సంప్రదించి బీమా ప్రీమియం చెల్లించరాదని సూచించారు.

గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంటు



ఆర్వో ప్లాంటు వద్ద పిల్లలతో ట్రస్టు నిర్వాహకులు

పలమనేరు: పట్టణ సమీపంలోని డా.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పరిశుద్ధమైన మంచి నీటిని అందించేందుకు స్థానిక సాహితీ సమర్థసేవా ట్రస్టు నిర్వాహకులు వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. దీంతో పాటు విద్యార్థినులకు అవసరమైన క్రీడాసామగ్రి, యూనిఫామ్‌ను వితరణగా అందజేశారు. రూ.3.10లక్షల విలువైన సౌకర్యాలను చేసినందుకు నిర్వాహకులు శ్యామ్‌కోటేశ్వర్, అపర్ణ, పద్మజను కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వర్, జనార్దన్, అరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాతోనే మానసికోల్లాసం



విద్యార్థులతో యోగా చేయిస్తున్న పీడీ

కుప్పంరూరల్: యోగా సాధనతో ఏకాగ్రత, మానసికోల్లాసం సాధ్యమని చందం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మురళి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో విద్యార్థులచే యోగా సాధన చేయించారు. ఉపాధ్యాయులు లోకనాథం ఉన్నారు.